## ఆత్మ సంభంధమైన కట్టడపురాయి నెం: 144

# చిక్కిన గుణగణములు

## (Complexes)

ఒకడు తనకేమైనను తెలియుననుకొని యుంటే, తాను తెలుసు కొనవలసినట్టు ఇంకనూ ఏమియు తెలుసుకొననివాడు కాడు. ఒకడు దేవుని ప్రేమించిన యెడల అతడు "దేవునికి ఎరుకైనవాడే". (1 కొరింథీ 8:2-3) దేవుని యొక్క ప్రవక్త బ్రదర్ బ్రెన్‌హాం దీనిని గూర్చి ఏమిచెప్పాడో విందాము:

ఒకరినుండి ఒకరు దూరముగా వెళ్ళువరకు మనుషులు, తమకుతాము విధ్యను అభ్యసింప చేసుకొంటారు. వారు అలాటి చిక్కిన గుణగణములను పొందుతారు, "నేను అతని కంటే కొంచెము పెద్దవాడి నంటారు, అతని కంటె నేను కొంచెము మంచివాడనంటారు, అతని కంటేనాకు కొంచెము ఎక్కువ తెలుసంటారు." (రోమా 12:16) యేసుక్రీస్తు రక్తము ద్వారా నీవు ఏ చిక్కైన గుణగణమును పొందవుబీ నీవు ప్రేమను పొందుతావు, ఒక సంక్లిష్టమైన గుణముకాదు. నీవు సరిగ్గా అందరిచుట్టూ నీ చేతులను వేస్తావు. అది రక్తము ద్వారా, ప్రేమ యొక్క ఆధారమును బట్టి (రోమా 5:5-9, 1 యోహాను 1:7-10), రక్తము శుద్ధి చేస్తుంది. (1)

అక్కడ గర్వము అని పిలువబడే మరొక ద్వారమున్నది. ఓ, ఎలాటి నల్లని దయ్యములు, ఆ గర్వమనే హృదయము చుట్టు ముట్టటి వేయబడి యుంటాయి. నీవు మరొకరి కంటే చాలా మంచి వాడవని ఆలోచిస్తూ యుంటావు (1 కొరింథీ 8:1-3). బాగుంది, నేను నా పిల్లలను అక్కడకు పంపను, ఎందుకంటే వాళ్ళు చక్కగా బట్టలు వేయరు. అక్కడకు వెళ్ళే ప్రజలు నా శ్రేణి కి చెందినవారు కాదు." క్రీస్తు నీ హృదయములో ప్రభువుగా యున్నట్లైతే, మన మందరము ఒకే శ్రేణికి చెందినవారము, కారణమేమనగా, ఒకే ఆత్మ ద్వారా మన మందరము ఒకే ఎఎశరీరములోనికి బాప్తీస్మము పొందియున్నాము (1 కొరింథీ 12:13).

నీవు ఒక చిన్న సంక్లిష్టమైన గుణమును కలిగి యున్నావని, గర్వము చెపుతుంది. ఓ, యేసు దానిని తాకుట నీకు ఇష్టము లేదు, ఎందుకంటే, అది సమాజములో నీ

యొక్క సాంఘిక హోదాను తక్కువ చేస్తుంది. నా పేరు గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంధములో నుండి తుడిచి వేయబడుట కంటె, నా సాంఘిక హోదాయే తక్కువ చేయబడుట నాకిష్టము. కాని వారు ఆయనను లోనికి రానివ్వరు. ఆ చిన్న గర్వము ఆయనను బయట ఉంచుతుంది. అప్పుడు మనము ఏదోయైె యున్నామని తలంచినప్పుడు, అప్పుడే మనము శూన్యమైన వారము (మత్తయి 19:1-10) (3)

నా స్నేహితులు, వారికి కవలలు మరియు మరొక పాపయున్నది, వారికి ముగ్గురు పిల్లలున్నారు మరియు కవలపిల్లలు దృడమైన క్రైస్తవులు స్కూలుకు వెళ్ళే ఒక చిన్న పాప ఒక సంక్లిష్టమైన గుణమును కలిగియున్నది. ఇతర బాలికలు ఆమెతో ఈ లాగున అన్నారు. సరే మేము పొగ త్రాగినట్లు నీవు ఎందుకు పొగత్రాగ కూడదు? మాకంటే నీవు చెవక్కని దానివని అనుకొంటావు? నీవు డాన్సులకు ఎందుకు వెళ్ళకూడదు?" ఇప్పుడు, వారు డాన్సులకు వెళ్ళరు, లేక త్రాగరు, పొగత్రాగరు. వారు ఎగతాళి చేయబడ్డారు... ఆరోగ్యము గల బాలిక, ఆమె అన్నది," హంప్, అనదిలో వారిని దూకనిమ్ము. నేను ఒక్కదానినే క్రీస్తును సేవిస్తున్నాను. వారికి అది చేయుట ఇష్టము లేదు, వారిని ముందుకు వెళ్ళనివ్వండి"..

కాని మరొకటి, ఈలాగు ఆలోచించుట ప్రారంభించింది. "ఓ, బహుశ నేను ఏదైన చేయగలను". (2 తిమోతి 2:7-8; 2 కొరింధీ 10:3-5). ఆమె ఒక సంక్లిష్టమైన గుణమును నిర్మించింది. నరములు ఉద్రిక్తత లోనికి వెళ్ళింది. ఆమె పిచ్చిదిగా మారింది. వారు ఆమెను పిచ్చి ఆసుపత్రిలో రెండు సంవత్సరములుంచారు. కాబట్టి, వారు ఆమెకు వైద్యము చేయుచూ అన్ని రకములైన మందులను ఇచ్చారు, మరియు సమస్తమూ చేశారు. అది సరిగ్గా పనిచేయలేదు.

తరువాత నేను ఆ పిచ్చి ఆసుపత్రిని దర్శించి, ఆమెతో మాట్లాడుతూనే యున్నాను. ఓ, కాని దేవుని యొక్క కృప.... సరిగా కొన్ని క్షణములలో పరిశుద్ధాత్ముడు కదులుట ప్రారంభించాడు. ఆయనన్నాడు, "మార్గరెట్, నేను నీకు తెలియదు. కాని నీజీవితమంతా, కుర్రవాళ్ళ గురించి తెలుసుకొనుటకు నీవు ఎంతో పెద్దదానిగా యుండి యున్నావు, నీవ "మనస్సులో ఎల్లప్పుడు ఒక భోధకుని వివాహము చేసుకోవాలని యుండేది." ఆమె నవ్వటం ప్రారంభించింది. అది పట్టుకొన్నది.

పరిశుద్ధాత్ముడు దానిని కలిగి యుండుటను నేను చూసియున్నాను. అప్పుడు నేనన్నాను. “యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు.” అది సమాప్తమైనది. (4)

ఎవరో నన్ను అడిగారు: నేను రక్షించబడ్డాను మరియు యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందియున్నాను, కాని ఆ మూర్ఖపు ఆత్మను ఎలానేను నానుండి ఎలా విరుగ గొట్టుగలను, దాని నుండి నేను బయటకు ఎలారావాలి?

బాగుంది, నా క్రైస్తవ సోదరుడా, సహోదరీ, అది ఎవరై యున్నప్పటికీ, ఇప్పుడు, ఎక్కువ సార్లు, మూర్ఖపు ఆత్మను కలిగియున్న ప్రజలను మీరు కనుగొన్నప్పుడు, సాధారణముగా అది ఒక చిక్కైన ఆత్మ దానికి కారణము, బహుశవారు దానిని వారి తల్లినుండి గాని, తండ్రినుండి గాని, బాబాయి నండిగాని, చిన్నమ్మ నుండి గాని, లేక అమ్మమ్మ, తాతయ్య నుండి గాని దానిని ఆవిధముగా స్వతంత్రించుకొంటారు. మొదటి విషయము మీకు తెలుసా, వివేచన ద్వారా నేను దానిని కనుగొని తరిమి వేస్తాను, మరియు నేను కనుగొనే దేమంటే, అక్కడ ఆవెనుక తాత, అమ్మమ్మ, ఎవరినుండో స్వభావ రీత్యా వారు దానిని స్వతంత్రించుకొన్నారు.

మూర్ఖత్వము దేవునిది కాదు. ఇప్పుడు, దాని నుండి మనము బయటకు వచ్చే ఒకే ఒక మార్గము ఏమనగా, దానిని జయించుటకు నీవు విశ్వాసమును కలిగి యుండవలసి యున్నావు, నీవు ఒక క్రైస్తవుడవై యున్నట్లైతే (గలతీ 2:19-20). నీవు ఒక దేవుని కుమారుడవు మరియు ఒక దేవుని కుమార్తెవై యున్నావు, నీవు ఎవరివైనప్పటికి, మరియు నీవు వాడిని పట్టించుకొనకుండా వాడినుండి నడిచి వెళ్ళి పొమ్ము. వాడు నిన్ను గాయ పర్చలేడు. ఎన్నడూ నిలబడి దానిని గద్దించలేవు, గద్దించలేవు. అది నిన్ను హింసించే గిలక్కాయి పామువలె, అక్కడ వేచియుంటుంది. నీవు వాడిని పట్టించుకొనకుండా, వాడి నుండి నడిచివెళ్లిపోము. వాడు నిన్ను గాయపర్చలేదు.

కాబట్టి, నీవు ఆ మూర్ఖపు ఆత్మను కలిగియున్నావని గ్రహించినప్పుడు, దానిని బలిపీఠము మీద యుంచుము, మరియు అది చనిపోయి యున్నదని నమ్ముము. నీవు ఇక ఎంత మాత్రము దానిని కలిగి యుండవు, మరియు ముందుకు సాగుము. దానిని ఎంతమాత్రము లక్ష్యపెట్టవద్దు, మరియు అది నిన్ను విడిచిపెడుతుంది.

అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును (1 పేతురు 5:6-7),త్వరగా దూరము "గా వెళ్ళిపొండి", కాబట్టి దానిని ఎలా జయించాలో అది నా యొక్క సలహాయై యున్నది.  విశ్వాసము ద్వారా మనము సాతానును జయిస్తాము (1 యోహాను 5:4) అదే ప్రతి చెడుగునంతా, మనము విశ్వాసము ద్వారా జయిస్తాము. (5)

అనేక సార్లు మనము చిన్న వత్తిడులను తాకుతాము. నాకు తెలుసు, నాకు తెలుసు, నీవు కూడా, చిన్ననిరాశలు. అయితే వాటిని గూర్చి ఆలోచించండి, నేను కలిగియున్న  నిరాశలు, రోగులైన తల్లులు ఫోను మీద యున్నప్పుడు, వారంటారు, " ఓ దేవా... ప్రభువైన యేసు, నీవు ఆయనను పంపుమని ప్రార్థిస్తాను." మరియు మరొకరి నుండి ఫోనును వ్రేలాడనిస్తూ ఇక్కడ, అక్కడ, మరొకచోట, ప్రపంచమంతటా, అది ఎలాయుంటుందో నీకు ఎ తెలుసా. ఫోను అటువైపున ఎవరో ఒక రోగిగాయున్న బాలునితో, లేక రోగిగా యున్న భర్తతో, లేక చనిపోవుచున్న భార్యతో, నీవు రమ్మని ప్రార్థించుట, అది అంత సుళువైనది కాదు. 'ఇప్పుడు, మీరు ఊహించగలరు.

ఆశ్చర్యము కాదు, నేను నరములు ఉద్రిక్తతగల మనిషిని ఒకరిని అట్లు తయారు చేయుటకు అది చాలును. కాని నేను ఒక పని చేసియున్నాను. నేను సంక్లిష్టమైన వ్యక్తిగా మారుటకు బదులుగా, నా కన్నులను కల్వరి మీద ఉంచుచూ ముందుకు సాగుట ద్వారా సరిగ్గా ఆయన చేయమన్నట్లుగా, నన్ను నేను నిలకడగా పట్టుకొని యున్నాను (కీర్తన 16:8-9). నా తప్పులెన్నో యున్నాయి, ఆ కార్యములన్నిటిని దేవుడు క్షమిస్తాడని నేను పార్థిస్తాను, బహుశ నేను ఒక స్థలమునకు తప్పక వెళ్ళవలసి యుండగా, నేను వెళ్ళలేక పోయాను, నేను మానవమాత్రుడను, మరియు పొరపాటులు చేయుటకు లోనైన వాడను (గలతీ 6:1-3, 1యోహాను 1:8-10)

మీకు తెలుసా, సాధారణముగా ప్రజలు ఒక విధమైన సంక్లిష్టమైన గుణమును నిర్మించుకొంటారు మీకు తెలుసా, ఏదో విన్న తరువాత (2తిమోతి 2:23-26) (7) ఈ మధ్యనే నేను భోధించుటను మాని వేయాలనుకొన్నాను. ప్రజలు నామాట వినుటలేదు. వాళ్ళు నేను చేయవద్దన్న దానినే, పదేపదే తిరిగి చేస్తున్నారు. నేను

నిరుత్సాహపడ్డాను. నేను ఒక చిక్కైన గుణమును నిర్మించు చున్నాను. ఓ దేవా! (8)

నేను రోగులను పడియుండ నిచ్చాను. నేను ఎటూ వెళ్ళకుండా, నేను ఎటు వెళ్ళాలో ప్రభువునకు చెప్పాలని కోరాను. అది తప్పు, ప్రజలు నా వర్తమానమును విననందున, నేను ఒక సంక్లిష్టమైన గుణమును నాకు నేను నిర్మించుకొన్నాను. దేవుడు దానిని ఆటంకపరుచును గాక, అదేమనగా మోషే జీవితము వలెనన్ను నేను పోల్చుకొనుటకు ప్రయత్నము చేశాను, అయితే ఖచ్చితముగా అదియే మోషే చేసి యున్నది. వారిని విమోచించుటకు అతడు వెళ్ళినప్పుడు, ప్రజలు అతనిని నమ్మలేదు (నిర్గమ 4:1-17, 2:11-15). కాబట్టి అతడు వారిని విడిచిపెట్టి, అరణ్యములోనికి వెళ్ళాడు, కాని దేవుడు అతనిని చుట్టూ త్రిప్పాడు. అతడు ఎంతో దీర్ఘకాలము భాధపడు చున్న ప్రజలను మర్చిపోయాడు.

సోదరులారా, ఈ ఒక్క ఉపకారము నాకు చేయగలరా? నేను నా యొక్క గుణములో పోగొట్టుకొన్న దానిని, దేవుడు తిరిగి నా హృదయములో యుంచాలని ప్రార్థించండి. ఒక క్లిష్టమైన గుణమును నిర్మించుకొనుట చాలా సుళువైనది.

మొన్నటి దినమున, సోదరుడు వే తోనేను ఇక్కడ నిలబడి ముఖాముఖిగా మాట్లాడు చున్నాను. ఒక మంచి మనిషి, కాని తన చుట్టూ ఒక క్లిష్టమైన గుణమును నిర్మించుకొన్నాడు. అది మరొక రకమైన క్లిష్టమైన గుణము, అదే కార్యము చేశాడు. వే, నీవు చాలా సులువుగా దానిని చేయగలవు,అది నీమనస్సులోనికి వచ్చిన చిన్న సంగతి, నీవు ఆ రకముగా ఆలోచిస్తునే యున్నావు. వెనుకకు వెళ్ళి, లేఖనముతో పరీక్షించుము, అది సరియో లేక కాదో చూడుము, అప్పుడు దాని నుండి ముందుకు వెళ్ళుము. అవును ప్రజల పట్ల భావనను కోల్పోవద్దు చూడండి? వాళ్ళు రంపపు పొట్టునుండి తయారు చేయబడలేదని, నీవు తప్పక గుర్తుంచుకోవాలి. వారు రక్త మాంసములు గలవారు, ఒక ఆత్మను కలిగియున్న మానవ మాత్రులు (9)

ఈ ఉదయమున నేను నాక్లిష్టమైన గుణమును గూర్చి ఒప్పుదల చేయుచుండగా, నేను సోదరుడు వే కూడా ఒక క్లిష్టమైన గుణమును కలిగియున్నట్లుగా సూచించాను, అది నిశ్చయముగా ప్రజలందరి మధ్యలో యుంటుంది, మరియు దాని తరువాత కొద్ది సమయానికి, సోదరుడు వే గుండె పోటుతో మొత్తబడి నీల మీద పడి

చనిపోయాడు. మరియు దేవుడు అతని ప్రాణమును తిరిగి పిలిచియున్నాడు. కాబట్టి మారని దేవుడైన యేసుక్రీస్తు మహిమార్ధమై నేను దీనిని చెపుతాను.

ఈ ఉదయమున నా సమయములో ధీర్ఘముగా భోధించి, అలసిపోయి నలిగి పోయాను. అక్కడ రెండు విషయములుంటాయి. అతడు అలసిపోయైనా యుండాలి. లేక నేను క్లిష్టమైన గుణమును గూర్చి మాట్లాడినపుడు, మనము చెప్పినట్లుగా, నా సోదరుని కలగలుపు చేయుట కొరకు కాదు. నేను నా క్లిష్టమైన గుణమును గూర్చి నా ఒప్పుకోలును చేయుచున్నాను. నేను ఊహిస్తాను, ఈ శ్రోతలలో నేను అడిగినట్లైతే, నీవు ఒక క్లిష్టమైన గుణమును కలిగి యున్నవని మీలో ఎంతమందికి తెలుసు? సాధారణముగా ప్రతిచెయ్యి పైకి ఎత్తబడుతుంది. (10)

నీవు దేవునితో ఎక్కడనైనా వెళ్ళవలసియున్నట్లైతే, ఎన్నడూ ఒక తలబిరుసు ఆత్మను నీ చుట్టూ రానియ్యవద్దు. ఏ అసూయను నీలోనికి రానీయవద్దు. ఎవరు ఏమి చేసినా లెక్కకాదు, వారు తప్పైయై యున్నట్లైతే, ఎన్నడూ ఒక క్లిష్టమైన గుణమును అతనికి వ్యతిరేకముగా నిర్మించుకొనవద్దు. చూడు? నీవు తియ్యగా, దయగా యుండుము. నీవు పాపములో యుండగా దేవుడు నిన్ను ప్రేమించి యున్నాడు. దేవుని యొక్క ఆత్మనీలో యున్నట్లైతే, తప్పులో యున్న ఇతర వ్యక్తిని నీవు ప్రేమిస్తావు (మత్తయి 5:43-48) చూడు, కేవలము వారి కొరకు ఎ ప్రార్ధించుము, మరియు ఒకరిని ఒకరు ప్రేమించండి.

అన్నిటికి పైగా దేవుని ప్రేమించండి (మత్తయి 23:44-40), మరియు ఒకరినొకరు ప్రేమించండి (యోహాను 13:34-35), దేవునితో దీనులుగా వుండండి, మరియు ఒకరి) చుట్టూ ఒకరు దీనులుగా యుండండి, దేవుడు మిమ్మును దీవిస్తాడు, మరియు ఆయన ఎఏమిచేస్తాడో దానిని చెప్పుట కష్టము (1 పేతురు 5:5-7) సాధారణముగా ఒక సంఘము, సంఖ్యలో అధికమై కొంచెము పెద్దగా మారినపుడు లేక అలాటిది జరిగినప్పుడు, అప్పుడు వారు నిజమైన దానిన నుండి దూరముగా వెళ్ళిపోతారు. ఆ నిజమైన కార్యము. (11)

మరొక ప్రశ్న: ఒక వేళ దయ్యము, దేనిని గూర్చియైనా నీ మనస్సులో ఒక నిర్ణీతమైన దానిని గూర్చి, కొన్ని తలంపులను ఉంచినట్లైతే, వాటిని ఎలా జయించాలి,

లేక ఎలా తప్పించుకోవాలి?

దానిని గూర్చి ఇటుది అటు, అటుది ఇటు (భిన్నముగా) తీసుకొనుము. ఒక వేళ దయ్యము నీవు.. నీవు ఒక క్రైస్తవుడవై యున్నావని తెలిసినట్లతే, మరియు నీవు క్రైస్తవుడవు కాదని నీవు తలంచుటకు నీవు ప్రయత్నము చేయునట్లు వాడు చేసినట్లైతే, నీవు సరిగ్గా దానికి వ్యతిరేకముగా తీసుకొనుము, "నేను ఒక క్రైస్తవుడవని", చెప్పు నీ అనుభవము వాక్యముతో నలిగిపోలుతున్నంతవరకు "నేను ఒక క్రైస్తవుడును", అని చెప్పు. ఇంకా దేని విషయములోనైననూ, అదే విధానము.

నీవు ఎవరివైనప్పటికి, దేవుడు నీవు జయించునట్టు చేయును. నీ యొక్క తలంపులు, తిన్నగా మరొక వైపునకు వెళ్ళి, చెప్పు, "నేను ఒక క్రైస్తవుడను, సాతానా, నా మీద నీకు పట్టులేదు". ఒక వ్యక్తి ఒక విధమైన చిక్కైన గుణమును లేక ఒక తక్కువ స్థాయి గుణమును కలిగి యున్నట్లైతే, మీలో ఎంత మందికి దీనిని జయించాలనియున్నది? అది తప్పక ఒక యవ్వన ప్రాయములో యున్న బిడ్డయై యున్నప్పటికి, దానిని చేయగలడా? ఖచ్చితముగా దానికి వ్యతిరేకముగా తీసుకొనుము. నీవు ఎల్లప్పుడు, నీ సొంత మార్గమును కోరుతున్నట్లైతే, ఆ చిన్న చిన్న బిడ్డచేష్టలు ఎల్లప్పుడు నీ మార్గములో అది కావలని కోరుకొంటే నీ సమస్తమును మరొక వైపునకు ఇమ్ము, నీవు స్వార్థపరుడవైతే, మరియు ప్రతి దానిని నీవు పట్టుకొని యుండ గోరితే, అప్పుడు నీకు కలిగిన దానిని ఇచ్చివేయుట ప్రారంభించుము. చూడండి? అది ఏదైనను సరిగ్గా దానికి వ్యతిరేకముగా చేయుము. అదే దేనికైనా జయించుటకు విరుగుడు విధానమై యున్నది. (12) ప్రభువు మిమ్మును దీవించునుగాక.

Reference:
[1]"Fellowship" (60-0611B), par E-19
[2]"1 Stand At The Door And Knock" (57-1208), par E-24-25
[3]"Zacchaeus" (58-0517B), par. E-27
[4] "An Uncertain Sound (61-0315), par. E-77-82
[5] "God Being Misunderstood" (6-0723E), Q-No. 137, par 46-48
[6] "The Restoration of the Bride Tree" (62-0422), par. 10-11
[7]"Zacchaeus the Businessman" (63-0121), par. 103
[8]"The Indictment" (63-0707M), par 388]
[9]"Standing in the Gap'o (63-0623M), par. 122-123, 173
[10] "The Flashing Red Light of the Sign of His Coming" (63-0623E), par. 24-25
[11] "Humble Thyselfo (63-0714E), par 94-95
[12]"Questions & Answers" (64-0830E), Q-No. 388+389, par 68-72

Spiritual Building - Stone No. 66 (New 2017) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli

(PO) Kuntamukkala, (Via), Mylavaram Krishna Dist, A.P.,Pin -521 230.

Cell: 8919519207 email: dkattupalli@gmail.com